మురిసిన మువ్వన్నెల జెండా

జగిత్యాలటౌన్/జగిత్యాల జోన్/జగిత్యాలరూరల్/కథలాపూర్/మెట్‌పల్లిరూరల్/కోరుట్ల/కోరుట్ల రూరల్/రాయికల్/పెగడపల్లి/మల్యాల/సారంగాపూర్/మల్లాపూర్/ ఇబ్రహీంపట్నం/బుగ్గారం /గొల్లపల్లి/వెల్గటూర్/ కొండగట్టు: జిల్లా వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో, మున్సిపాల్టీల్లో, మండల కేంద్రాలు, గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత తన క్యాంపు కార్యాలయంలో, గ్రంథాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఇందిరా భవన్‌లో ప్రభుత్వ విప్, పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈవో రఘువరన్ జెండా ఆవిష్కరించగా,జిల్లా కేంద్రంలోని అన్ని కార్యాలయాల్లో జిల్లా అధికారులు జెండా ఆవిష్కరించారు. జిల్లా మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామపంచాయతీల్లో సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయాల ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జెండావందనం



మెట్‌పల్లిలో జెండావిష్కరిస్తున్న జడ్జి



కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణ



మెట్‌పల్లి మండలం ఆత్మనగర్‌లో జెండావిష్కరణ



కథలాపూర్ లో జెండావందనం చేస్తున్న ఎంపీపీ,ఎంపీడీవో



మల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జెండావిష్కరణ



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో..



సారంగాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో...



బుగ్గారంలో గణతంత్ర వేడుకలు



పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో..



ధర్మపురిలో వివిధ వేషధారణలో చిన్నారులు



బీర్‌పూర్ సొసైటీలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్



వెల్గటూర్: జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీడీవో



జగిత్యాల రూరల్ కార్యాలయంలో ఎంపీడీవో జెండావిష్కరణ



మల్యాల: రాష్ట్రాల బోర్డులతో విద్యార్థులు

క్లుప్తంగా


పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్ అందిస్తున్న దాతలు

పెగడపల్లి: మండలంలోని సుద్దపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు గ్రామానికి చెందిన అన్నవేని సుమన్ అనే యువకుడు శుక్రవారం కంప్యూటర్, సీపీయూను బహుకరించారు. రూ.24 విలువ గల సిస్టమ్‌ను పాఠశాల హెచ్‌ఎం శాంత, ఉపాధ్యాయులు గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. సిస్టమ్ బహుకరించిన సుమన్‌ను సర్పంచ్ హారిక, ఎంపీటీసీ విజయలక్ష్మి, స్థానికులు అభినందించారు.

జగ్గాసాగర్ పాఠశాలకు..



కంప్యూటర్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు కంప్యూటర్ అందజేశారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2003–04వ బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు రూ.20 వేల విలువ గల కంప్యూటర్‌ను ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో హెచ్‌ఎం త్రినాథ్, పూర్వ విద్యార్థులు రాజ్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, నవీన్, నాగభూషణ్, వినోద్, రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో మినీ ట్యాంకు నిర్మాణం

ఇబ్రహీంపట్నం: చదువుకున్న తమ పాఠశాలకు సాయం చేయాలనే సంకల్పంతో 1992–93 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. పాఠశాలలో రూ. 45వేలతో విద్యార్థులకు మినీ వాటర్‌ట్యాంక్‌ను నిర్మించారు. రూ. 15వేలతో 50 కుర్చీలు అందచేశారు. మినీ వాటర్ ట్యాంకర్‌ను శుక్రవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లత ప్రారంభించించారు. పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజన్న, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి



విజేత టీం సభ్యులతో నాయకులు

మెట్‌పల్లి: చదువుతో పాటు క్రీడలపైన దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో జరుగుతున్న మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఫైనల్‌లో విజేతగా నోవా స్పోర్ట్స్, రన్నరప్‌గా బ్యాడ్ బాయ్స్ టీంలు నిలిచాయి. వీరికి నర్సింగరావు చేతుల మీదుగా మెమొంటోలతో పాటు నగదు పారితోషికం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు, ఎలాల జలపతిరెడ్డి, జెట్టి లింగం, ఆర్గనైజర్ పూదరి రాము తదితరులున్నారు.

బూత్‌స్థాయి కార్యకర్తలే ప్రధాని మోదీ బలం



కార్యాలయం ప్రారంభిస్తున్న సత్యనారాయణ రావు

మల్లాపూర్: గ్రామాలు, పట్టణాల్లోని బూత్‌స్థాయి కార్యకర్తలే ప్రధాని నరేంద్రమోదీ బలమని, వారి కృషితోనే తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు అన్నారు. మల్లాపూర్‌లో శుక్రవారం బీజేపీ మండల నూతన కార్యాలయాన్ని మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాజకీయ వ్యవస్థను నాశనం చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి గెలుపొందిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు లవంగ శివకుమార్, సీనియర్ నాయకులు బద్దం సోమరెడ్డి, ముత్యాల చంద్రశేఖర్, తోట లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

గొల్లపల్లి: మండలంలోని మల్లన్నపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నందయ్యకు పూర్వ విద్యార్థులు(1995–96 ఎస్సెస్సీ బ్యాచ్) ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగం లేకున్నా విద్యార్థుల భవిష్యత్తు చక్కదిద్దుతున్న తమ గురువుకు పూర్వ విద్యార్థులు రూ. 17 వేలు ఆర్థికసాయం అందించి సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రంగు శ్రీనివాస్, మానుక కన్నయ్య, కట్కూరి తిరుపతి, బొంకంటి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ ప్రారంభం

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో రూ.1లక్షతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. గ్రామశివారులో విద్యుత్ సబ్‌స్టేషన్ చౌరస్తా వద్ద గ్రామపంచాయతీ నిధులతో హైమాస్ట్‌లైట్ ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కూన సులోచన, ఉపసర్పంచ్ పల్లె సరిత, కార్యదర్శి ఎం.డీ గఫూర్, వార్డు సభ్యులు నవీన్, లింగారెడ్డి, ఫాతీమా, కళావతి, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత కల్లూర్



బహుమతులు అందిస్తున్న నాయకులు

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూర్‌లో సర్పంచ్ వనతడుపుల అంజయ్య తల్లిదండ్రులు నడిపి గంగారాం–నర్సవ్వ జ్ఞాపకార్థం శుక్రవారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్లో జోగిన్‌పెల్లి, పైడిమడుగు, కల్లూర్, మైతాపూర్ జట్లు పాల్గొనగా కల్లూర్ జట్టు విజేతగా నిలిచింది. రన్నరప్‌గా మైతాపూర్ జట్టు నిలిచింది. విజేతలకు సర్పంచ్ వనతడుపుల అంజయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంకె రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత



పరికరాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ లత

జగిత్యాల: నేషనల్ అకాడమీ కన్‌స్ట్రక్షన్‌లో శిక్షణ పొందిన వారికి జిల్లా అదనపు కలెక్టర్ లత పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాక్‌లో శిక్షణ పొందడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ, సుదర్శన్, కమిషనర్ రాజేశ్వరమ్మ, సుదర్శన్, శంకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాయికల్: మండలంలోని కొత్తపేట ఉపసర్పంచ్ రాజశేఖర్ తల్లి ఇటీవల మృతిచెందగా, శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్‌రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మీనుగు అంజయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ అంత్యక్రియల్లో ఎమ్మెల్సీ

సారంగాపూర్: మండలంలోని రంగపేట గ్రామ మాజీ ఎంపీటీసీ కొత్త రవీందర్ శుక్రవారం మృతి చెందగా, త్యక్రియల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని బాధిత క కుటుంబాన్ని ఓదార్చారు. రవీందర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.

విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకోవాలి

మల్యాల: పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ బీజాలు వేయాలని కండ్లె అరుణ్‌కుమార్ అన్నారు. మల్యాల మండలం మానాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం కండ్లె గౌతమకృష్ణారావు ఆధ్వర్యంలో అరుణ్‌కుమార్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి.పుష్పలత, కె.బాలకష్ణ, స్థానిక యువకులు పాల్గొన్నారు.

కరాటే కోచ్‌లకు సన్మానం



కరాటే కోచ్‌లను సన్మానిస్తున్న ఆర్డీవో

కోరుట్ల: పట్టణంలోని సి. ప్రభాకర్ గ్రంథాలయంలో స్వేచ్ఛా సాహితీ, సామజిక సేవా సంస్థ 8వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒకినోవా మార్షల్ కరాటే కోచ్‌లు అల్లె రమేశ్, అబ్దుల్ మజీద్‌లను కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ సన్మానించారు.రమేశ్, మజీద్ ఉత్తమ కోచింగ్‌తో కోరుట్ల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్నారని వక్తలు అభినందించారు. కార్యక్రమంలో వ్యవస్థాపకుడు రాస భూమయ్య, తహసీల్దార్ కిషన్, గ్రంథాలయ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం, నర్సయ్య, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ మండల క్లబ్ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

రాయికల్: మండల క్లబ్ కార్యదర్శిగా రాయికల్ పట్టణానికి చెందిన కుర్మ సుదర్శన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి గట్టు రమేశ్, నర్సయ్య, కోశాధికారి చౌడారపు లక్ష్మినారాయణ,సాంస్కృతిక కార్యదర్శిగా వాసరిరవి, క్రీడల కార్యదర్శిగా గంప ఆనందం .కార్యవర్గ సభ్యులుగా కుర్మమల్లారెడ్డి, కొత్తపెల్లి ప్రసాద్, కొంగరి తిరుపతిరెడ్డి, మామిడాల నరేందర్, కడకుంట్ల ప్రభాకర్, కొత్తపెల్లి గోపాల్ శుక్రవారం ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ కన్వీనర్ మోర హన్మాండ్లు తెలిపారు.

రాయికల్ మజీద్ కమిటీ అధ్యక్షుడిగా సోహైల్

రాయికల్: పట్టణంలోని మజీద్ కమిటీ అధ్యక్షుడిగా సోహైల్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎన్నికల ఇన్‌చార్జి అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ సందర్భంగా సోహైల్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హుస్సేన్, మున్ను, నబీ, శంషేర్, ముజాఫర్ పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం వార్డు అధ్యక్షుడిగా జడల తిరుపతి



తిరుపతి

మెట్‌పల్లి: పట్టణంలోని 11వార్డు పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జడల తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా రాంపెల్లి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిలివేరి ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా పసునూరి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారిని సభ్యులు ఘనంగా సన్మానించారు.

కొల్వాయిలో ఘనంగా ఎల్లమ్మ పట్నాలు



అమ్మవారి గడ ఊరేగింపులో భక్తులు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయిలో శుక్రవారం ఎల్లమ్మ అమ్మవారి పట్నాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదేళ్ల కోసారి స్థానిక గౌడ కులస్తులు ఈ పండగను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. కాగా ఈ నెల 31 వరకు ఆరు రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. శుక్రవారం అమ్మవారి గంగస్నానం, 27న జోగు ఎత్తడం, 28న పోచమ్మ బోనాలు, 29న జోగు ఎత్తడం, 30న పుట్టకాడికి వెళ్లడం, 31న పట్నాలు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

చిరంజీవి అభిమానుల సంబరాలు

జగిత్యాల: మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు రావడంపై చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరంజీవికి మూడు నంది అవార్డులు, మూడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, పద్మవిభూషణ్ వచ్చాయన్నారు.కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ.పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్, నాగరాజుగౌడ్, వీరప్రసాద్, రాజేశ్, మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.